

నూతన ఆర్డీవోగా భాను ప్రకాష్ రెడ్డి

ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న భానుప్రకాష్ రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నూతన ఆర్డీవోగా భానుప్రకాష్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన ఆర్డీవోకు శ్రీకాళహస్తీశ్వరాలయ వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి దీవించారు. ఆర్డీవో కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. డెప్యూటీ కలెక్టర్ హోదాలో ఆయన శ్రీకాళహస్తి ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి తెలిపారు.

నిల్చొనే విధులు..

- రోగాల భారిన పడుతున్న మహిళలు
- అరకొర జీతాలు, ఆరోగ్య సమస్యలు
- షాపింగ్ మాల్స్‌లో కార్మికుల వెతలు

ప్రజాశక్తి- తిరుపతి సిటి

షాపింగ్ మాల్స్‌లో పనిచేస్తున్న కార్మికుల ఇబ్బందులు వర్ణాతీతం. సుమారు 12 గంటల పాటు నిల్చొనే విధులు. బాత్‌రూమ్‌కు వెళ్లేందుకు కూడా సమయం లేని జాబ్‌లు. అరకొర జీతాల, మహిళలకు భద్రత కరువు. ఆహర్నిశలు కష్టపడి ఆరోగ్య సమస్యలు తెచ్చుకోవడం తప్పా వేరే మార్గం లేదు. కనీసం వారి గోడును వినే నాథుడే లేకపోవడం గమనార్హం.

ధనిక, మధ్యతరగతి, పేద అని తేడా లేకుండా నిత్యం ప్రతి ఒకరు ఏదో ఒక షాపింగ్‌కు చేస్తునే ఉంటారు. షాపింగ్‌లోకి వెళ్లగానే మనుకు ముందుగా ఎదురైయేది, మనల్ని పలకరించేది, మనకు కావాల్సినవి అందించేది అక్కడ పనిచేసే కార్మికులు. నిత్యం వినియోగదారులను నవ్వుతు పలకరించే కార్మికులు పరిస్థితి వర్ణాతీతం. ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు 12 గంటల పాటు నిల్చొనే విధులు నిర్వహించాలి. రద్దీ షాపుల్లో కనీసం భోజన విరామానికి కూడా సరైన సమయం ఇవ్వరు. నిల్చొనే పని చేయడం వల్ల పనులో చేరిన 6 నెలలకే కాలు వాపువ్యాధులు, మూత్రశయ వ్యాధులు, గర్భశయ వ్యాధులు, తలతిరగడం, ఇతర వ్యాధుల భారిన పడుతున్నారు. తిరుపతిలో పెద్దబట్టల దుకాణాలు శుభమస్తు, సిఎంఆర్, అపూర్వ, పెరుమాళ్ కంచిపట్టు, ఎంజిఆర్, జమున, కుమార్ షర్ట్, ఆర్ఎస్ బ్రదర్స్, పసుపర్తి టెక్స్‌టైల్, బొమ్మన, ఫ్యాషన్ ప్యాక్టరీ, అన్‌లిమిటెడ్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్, శ్రీలక్ష్మీ శ్రీనివాస షాపింగ్ మాల్, ట్రేండ్స్, మాక్స్, డి మార్టులు 2, పసుపర్తి సూపర్ మార్కెట్, రిలయన్స్ మార్ట్, గోల్డ్ షాపులు ఖజానా జ్యూవెలర్స్, మల్బర్‌గోల్డ్, జోయాలుకాస్, కల్యాణి జ్యూవెలర్స్, భీష్మా డైమాండ్స్ అండ్ జ్యూవెలర్స్, జిఆర్‌టి జ్యూవెలర్స్, జెపి జ్యూవలెర్స్, రిలయన్స్ జ్యూవలర్స్, చందనబ్రదర్స్ జ్యూవెలర్స్ వంటి భారీ షాపులతో పాటు సుమారు 500కుపైగా బంగారం షాపులు, 1000కి పైగా చిన్న బట్టల దుకాణాలు ఉన్నాయి. వీటిల్లో సుమారు 10 వేల మంది కార్మికులు రోజు పని చేస్తుంటారు. అందులో 7వేలకు పైగా మహిళలే పని చేస్తున్నారు. మహిళా కార్మికులకు, మగవారితో పోల్చితే వేతనం తక్కువే ఇస్తున్నారు. పనులు మాత్రం ఎక్కువుగా చేపిస్తారు. సరైన బాత్‌రూమ్‌లు లేకపోవడంతో వాస్‌రూమ్స్‌కు వెళ్లేందుకు కూడా ఇబ్బందే. పైగా బాత్‌రూమ్‌కు వెళ్లలంటే బయోమెట్రిక్ తప్పనిసరి, పైగా నాలుగు, ఐదు అంతస్తులు ఎక్కి వెళ్లాల్సి రావడంతో బాత్‌రూమ్ సౌకర్యం ఉన్నా మహిళలు పెద్దగా వినియోగించడం లేదు. దీని వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

కేరళ రాష్ట్రంలో అక్కడ ప్రభుత్వం షాపింగ్ మాల్స్‌లో పని చేసే మహిళల సమస్యలను గుర్తించి, రైట్ టు సిట్టింగ్ హక్కును కల్పించింది. ప్రతి ఒకరు కూర్చోని పనిచేయాలని ఆదేశించింది. కానీ ఇక్కడ ఆ అవకాశం లేకపోవడంతో 12 గంటల పాటు నిల్చొని పని చేసుకోవాల్సిన పరిస్థితి. ఇప్పటికైనా అధికారులు స్పందించి షాపింగ్ మాల్స్‌లో చేస్తున్న మహిళలకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని మహిళా సంఘాలు కోరుతున్నాయి.

అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం..

- సాయిలక్ష్మీ, జిల్లా కార్యదర్శి, ఐద్వా.

తిరుపతి, పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న మహిళా కార్మికుల సమస్యలను స్వయంగా పరిశీలించాం. కొన్ని షాపుల్లో గంటా అర్ధగంట కుర్చునే అవకాశం ఉన్నా ఎక్కువ శాతం నిల్చొనే పని చేయాలని, బాత్‌రూమ్‌లు కూడా సక్రమంగా లేవు. కొన్ని ప్రాంతాల్లో రోడ్డుపక్కనున్న పబ్లిక్ బాత్‌రూమ్స్‌కు వెళ్లాల్సిన పరిస్థితి. మహిళలు ఎక్కువ శాతం అనార్యోం పాలవుతున్నారు. ఎక్కువుగా భర్త లేనివారు, భర్త వదిలేసిన వారు, కుటుంబాలను పోషించాల్సిన తప్పనిసరి పరిస్థితుల్లో షాపింగ్ మాల్స్‌లో విధులు నిర్వహిస్తున్నారు. దీనివల్ల ఇబ్బందులు భరిస్తూ పనిచేస్తూ అనారోగ్యానికి గురవుతున్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో వారికి తరుచు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నాం, సంబంధిత యాజమానులను సంప్రదించి మహిళలకు కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించి, అమలు చేసేందుకు కృషి చేస్తున్నాం.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు..

- లాలప్ప, ఏసిఎల్, తిరుపతి.

షాపింగ్ నిర్వాహకులు నిబంధనలు మేరకు నడుచుకోవాలి. ప్రతి కార్మికురాలికి తప్పనిసరిగా వారంతాపు సెలవు ఇవ్వాలి. మహిళలకు బాత్‌రూమ్‌లు, రెస్ట్‌రూమ్‌తో పాటు మౌళిక వసతులు కల్పించాలి. అధిక సమయం పనిచేస్తే ఓటి వేతనం తప్పనిసరిగా చెల్లించాలి. వీటిని అతిక్రమిస్తే తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటాం.

వైభవంగా శ్రీవారి గరుడసేవ

- గ్యాలరీలలో ఏర్పాట్లను పరిశీలించిన ఈఓ, అదనపు ఈవో
- ఉదయం 5 గంటల నుండి భక్తులకు అన్నప్రసాదాలు
- ఉదయమే నిండిన గ్యాలరీలు
- దాదాపు 1500 మంది శ్రీవారి సేవకుల సేవలు
- సీనియర్ అధికారుల పర్యవేక్షణ

గరుడ సేవ సందర్భంగా గ్యాలరీలలో భారీగా భక్తులు

ప్రజాశక్తి- తిరుమల

తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన మంగళవారం రాత్రి శ్రీ మలయప్ప స్వామివారు తనకు ఎంతో ప్రీతిపాత్రమైన గరుడ వాహనంపై లక్ష్మీకాసుల మాల ధరించి భక్తులకు అభయమిచ్చారు. సాయంత్రం 6.30 గంటలకు గరుడసేవ ప్రారంభమైంది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.

గరుడ వాహనం - సర్వపాప ప్రాయశ్చిత్తం

పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగదధిష్టతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్.వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, శ్రీ వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉదయం 5 గంటల నుండి భక్తులకు అన్నప్రసాదాలు

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడ వాహన సేవను దర్శించేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు గ్యాలరీల్లో వేచిఉన్నారు. ఉదయానికల్లా గ్యాలరీలు భక్తులతో నిండాయి. ఉదయం 5 గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభమైంది. తూర్పు–పశ్చిమ–ఉత్తరం–దక్షిణ మాడవీధుల్లో గల 200కు పైగా గ్యాలరీల్లో దాదాపు 2 లక్షల మంది భక్తులు కూర్చున్నారు. భక్తుల కోసం ఉదయం 5 నుండి 6 గంటల మధ్య పాలు, కాఫీ, ఉదయం 6.30 నుండి 8 గంటల మధ్య ఉప్మా, పొంగళి పంపిణీ చేశారు. ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఉదయం 10 గంటలకు సాంబార్ అన్నం, టమాటా అన్నం, స్వీట్ పొంగల్ అందించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి దాదాపు 3 గంటల వరకు భక్తులకు రెండు లక్షలకు పైగా పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. సాయంత్రం సుండల్, కాఫీ, పాలు మళ్లీ పంపిణీ చేశారు. సాయంత్రం 6.30 గంటలకు గరుడవాహనం ప్రారంభం కానుండగా ఉత్తర, తూర్పు మాడ వీధుల్లో సాయంత్రం 6 గంటల వరకు వెజిటబుల్ కిచిడీ పంపిణీ చేశారు.

గ్యాలరీలలో ఏర్పాట్లను పరిశీలించిన ఈఓ, అదనపు ఈవో

టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మంతో కలిసి గ్యాలరీలను పరిశీలించి భక్తులకు అందజేస్తున్న అన్నప్రసాదాలు, తాగునీరు, మరుగుదొడ్ల ఇతర సౌకర్యాలపై భక్తులను అడిగి తెలుసుకున్నారు. టీటీడీ అందిస్తున్న సేవలపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. వాహనసేవ పూర్తయ్యే వరకు డిప్యూటేషన్ సిబ్బంది వారికి కేటాయించిన స్థానాల్లో విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో మీడియాతో మాట్లాడుతూ గరుడ సేవను చూడటానికి తిరుమల నాలుగుమాడ వీధుల్లో వేచి ఉన్న భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలను మంగళవారం సాయంత్రం పరిశీలించినట్టు తెలిపారు. గ్యాలరీలలో వేచి ఉండే ప్రతి భక్తుడికీ గరుడ వాహనంపై ఉన్న శ్రీ మలయప్ప స్వామివారి దర్శనం చేయించిన తరువాతే స్వామివారు ఆలయానికి వేంచేస్తారని తెలిపారు. ఇప్పటికే గ్యాలరీల్లో లక్షలాది మంది భక్తులు ఎదురుచూస్తున్నారని చెప్పారు. వారికి అవసరమైన ఆహారం, తాగునీరు, పాలు లాంటి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. తాను చాలామందితో మాట్లాడానని, అందరూ టీటీడీ ఏర్పాట్లపై సంతృప్తి, సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. భక్తులకు చిన్న ఇబ్బంది కూడా కలుగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని వివరించారు.


గరుడ వాహనంపై స్వామివారు

శ్రీవారి సేవకులకు ప్రశంసలు

నాలుగు మాడ వీధుల్లో వేచి ఉన్న భక్తులకు తెల్లవారుజాము నుంచి అంకితభావంతో, భక్తిశ్రద్ధలతో సేవలందిస్తున్న శ్రీవారి సేవకుల నిస్వార్థసేవలను టీటీడీ ఈవో కొనియాడారు. దాదాపు 1500 మంది శ్రీవారి సేవకులు ఆహారపొట్లాల ప్యాకింగ్, గ్యాలరీలలో అన్నప్రసాదాల వితరణ, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తాగునీటి పంపిణీ తదితర సేవలందించారు.

మోహినీ అలంకారంలో జగన్మోహనాకారుడు

మంగళవారం ఉదయం శ్రీ మలయప్ప స్వామివారు మోహినీ రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకతుడై అభయమిచ్చారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు స్వామివారు నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.

అలరించిన భక్తి సంగీత కార్యక్రమాలు

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తిరుమల నాదనీరాజనం వేదిక, ఆస్థాన మండపంలో టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి సంగీత కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి.

స్మార్ట్ మీటర్లపై అవగాహన అవసరం

ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు

అవగాహన కల్పిస్తున్న ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ : విద్యుత్ వినియోగదారులు స్మార్ట్ మీటర్లపై అవగాహనను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఎపిఎస్‌పిడిసిఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు పేర్కొన్నారు. తిరుపతిలో ఎపిఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో మంగళవారం స్మార్ట్ మీటర్లపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ పరిధిలో వాణిజ్య, పారిశ్రామిక సర్వీసులకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో వినియోగదారులను చైతన్యవంతం చేసేందుకు వీలుగా గోడపత్రిక, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎండి సంతోషరావు మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ హెచ్‌టి సర్వీసులకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. భవిష్యత్తు స్మార్ట్ మీటర్లదేనని, స్మార్ట్ మీటర్ల వినియోగానికి వినియోగదారులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్ల ద్వారా వినియోగదారులు ఎప్పటికప్పుడు వినియోగాన్ని తెలుసుకోవచ్చుని, విద్యుత్ పొదుపు ద్వారా బిల్లును ఆదా చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు (ఎఫ్ఎసి) పి.అయుబాఖాన్, వై.లక్ష్మీనరసయ్య, జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.వేణుగోపాల్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేంద్రప్రసాద్, ఆదాని సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

14 నుంచి 'పల్లె పండుగ'

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

పల్లె పండుగ.. పంచాయతీ వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తెలిపారు. మంగళవారం అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో ఈనెల 14 నుండి 20 వరకు జిల్లాలలో నిర్వహించే పల్లె పండుగ– పంచాయతీ వారోత్సవాల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుపతి జిల్లా నుంచి కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్, సంబంధిత శాఖల అధికారులు హాజరైనారు. ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ పల్లెపండుగ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని తెలిపారు. గత ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా 13,325 పంచాయతీల్లో ఒకే రోజున గ్రామసభలు నిర్వహించి తీర్మానాలు చేయించిన పనులకు కలెక్టర్లే పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగిందని, అన్ని పనులు 14 నుంచి వారం రోజుల వ్యవధిలో శంకుస్థాపనలు చేయించి, సంక్రాంతి పండుగ లోగా పనులు అన్ని పూర్తి చేయించాలని కలెక్టర్లును ఆదేశించారు. ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ.2500 కోట్లతో దాదాపు 20వేల పనులకు శంకుస్థాపనలు జరగనున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లెపండగ పంచాయతీ వారోత్సవాలకు పూర్తి సిద్ధంగా ఉన్నామని, భూమిపూజ చేయాల్సిన అన్ని పనులను గుర్తించామని తెలిపారు. ప్రజాప్రతినిధులకు అందరికీ ప్రభుత్వం ద్వారా స్వాగతించి వారి షెడ్యూల్‌ని తీసుకోవడం షెడ్యూల్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీలకు సంబంధించిన సమాచార బోర్డులను పెట్టడం జరిగిందని అన్నారు. ప్రతి పంచాయతీలో ప్రభుత్వ భవనాల కాంపౌండ్ వాల్స్, స్మశాన వాటికలు, నాలెడ్జ్ బోర్డ్స్, సిసి రోడ్లు, బిటి రోడ్లు గుర్తించిన పనులకు రూ.74కోట్లు మంజూరు చేస్తామని ఇంకా 25 కోట్లు మంజూరు చేయవలసి ఉందని కలెక్టర్ ఉప ముఖ్యమంత్రికి తెలిపారు. తిరుపతి జిల్లాలో ఉపాధి హామీ పనులలో భాగంగా వ్యక్తిగత పనులను కల్పించడం జరుగుతుందని, జిల్లాలో ఫారంపాండ్స్ పనులు ఇప్పటికే టార్గెట్ పూర్తిచేసామని తెలిపారు. ప్రతి పంచాయతీ కవర్ చేసుకొనే ఉద్దేశంతో అనిమల్ షెల్టర్స్ 2,3 మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇసుక, సిమెంట్ అందుబాటులో ఉందని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ పెంచల్ కిషోర్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, పంచాయతీ అధికారిణి సుశీల దేవి, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ ఎస్ఈలు, జడ్పీ డిప్యూటీ సీఈఓ, అధికారులు పాల్గొన్నారు.

సిపిఎంను గెలిపించిన కాశ్మీర్ ప్రజలకు జేజేలు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలలో కుల్గాం నియోజకవర్గం నుంచి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ యూసఫ్ తరిగామిని గెలిపించిన కాశ్మీర్ ప్రజలకు అభినందనలు తెలుపుతోందని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) (సిపిఎం) తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిపిఎం ఎమ్మెల్యే తరిగామి గెలవడం సంతోషించదగ్గ విషయమన్నారు. హిమాలయ మంచు కొండలలో ఎర్రజెండా ఎగరడం ఇది ఐదవసారి అని, యూసఫ్ తరిగామి తన ప్రత్యర్థి జమాత్ ఇస్లామి పార్టీకి చెందిన అభ్యర్థిపై ఎనిమిది వేల ఓట్ల ఆధికత్యంతో గెలిచారని తెలిపారు. కాశ్మీరీ ప్రజల తరపున నిబద్ధతగా పోరాడుతున్న యోధుడిగా తరిగామిని అక్కడ ప్రజలు అక్కున్న చేర్చుకున్నారని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉన్న సిపిఎం నేడు ఎన్నికల్లో 5వ సారి గెలవడం ఆశ్చర్యమేమీ కాదని పేర్కొన్నారు. ఒకవైపు ఉగ్రవాదం మరోవైపు కాశ్మీర్‌ని అస్థిరపరిచే కేంద్ర ప్రభుత్వ విధానాలు కాశ్మీర్ ప్రజల జీవితాలను అతలాకుతలం చేసిన పరిస్థితుల్లో సిపిఎం సూత్రబద్ధ వైఖరితో ప్రజల తరపున పోరాడిందన్నారు. కుటుంబాన్నంత, బంధుత్వాన్నంత ఉగ్రవాదుల దాడిలో కోల్పోయిన తరిగామి ఏనాడు ప్రజల సమస్యల్ని విడనాడలేదని తెలిపారు. సిపిఎం అభ్యర్థిని గెలిపించిన కాశ్మీరీ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ సంబరాలు

జమ్మూ కాశ్మీర్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి ఘనవిజయం సాధించడం పట్ల తిరుపతిలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మంగళవారం ఉదయం ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి జమ్మూకాశ్మీర్లో కాంగ్రెస్ కూటమి స్పష్టమైన ఆధిత్యాన్ని కనపరుస్తూ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంది. ఈ విజయం పట్ల తిరుపతి రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచి కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. యార్లపల్లి గోపిగౌడ్ మీడియాతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ నేతత్వంలో భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ నాయకులు రవి, అమీజ్ మజీద్ పటేల్, తేజోవతి, ముని శోభ, హసినా బేగం, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సామ్‌సంగ్ యాజమాన్యం తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి: సిఐటియు

తిరుపతిలో...

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: సామ్‌సంగ్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, తమిళనాడు రాష్ట్రం పెరంబుదూరులో సెప్టెంబర్ మొదటి వారం నుంచి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణమని సిఐటియు నాయకులు అన్నారు. మంగళవారం తిరుపతి నగరంలోని ఎస్‌కె ఫాస్ట్‌ఫుడ్ పక్కనున్న సామ్‌సంగ్ షోరూం వద్ద సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, నగర ప్రధానకార్యదర్శి కె.వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సామ్‌సంగ్ ఇండియా ఎలక్ట్రానిక్స్ ప్లాంట్‌లో వేలాది మంది కార్మికులను అర్థాంతరంగా తొలగించి వారి స్థానం రోబోటిక్‌లను పెట్టుకుని పనిచేస్తాం అనడం సమజసం కాదని, వేలాది మంది కార్మికుల రోడ్డుపాలు చేయడం దారుణమన్నారు. గత నెలరోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా యాజమాన్యం వారితో చర్చలు జరపకపోవడం శోచనీయమన్నారు. వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించి, వారిని పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జయచంద్ర, ఆర్.లక్ష్మి, టి.సుబ్రమణ్యం, పి.బుజ్జి, పి.మునిరాజా, పి.చిన్న, జి.వాసు, చిన్న వెంకటయ్య, బాదుల్లా, రఘుబాబు, గురవమ్మ, సాలమ్మ పాల్గొన్నారు.

నాయుడుపేట: సామ్‌సంగ్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులను అకారణంగా తొలగించడం దారుణమని సిఐటియు కార్యదర్శి ముకుంద అన్నారు. మంగళవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్న సామ్‌సంగ్ కంపెనీ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి శివకవి ముకుంద, కె.విజయమ్మ, మురళి, గురవయ్య, కృష్ణయ్య కుమార్ పాల్గొన్నారు.

పుత్తూరులో..

నాయుడుపేటలో..

పుత్తూరు టౌన్ : సామ్‌సంగ్ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లాకార్యదర్శి ఆర్.వెంకటేష్ మాట్లాడుతూ సామ్‌సంగ్ కంపెనీలో 1200 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించి వారి స్థానంలో రోబోటిక్స్‌ను పెట్టి పనిచేయించుకోవాలని చూడటం దారుణమన్నారు. సిఐటియు మండల కన్వీనర్ ఏ.విజయ్, నాయకులు వెంకటేష్, కృష్ణమూర్తి, రమేష్, చిరంజీవి, శివ పాల్గొన్నారు.

58వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటేటివ్స్ యూనియన్ 58వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు తిరుపతి సుందరయ్య నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా జరిగాయి. జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి టి.రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్పులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అదేవిధంగా యాజమాన్యాలు డిజిటలైజేషన్ తీసుకొని వచ్చి కార్మికుల మీద విపరీతమైన పనిభారాలను మోపుతున్నాయని దీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. యాజమాన్యాలు దాడులు ఈ మధ్యకాలంలో ఎక్కువైపోయాయని, సేల్స్ రిప్రెంటేటివ్ తట్టుకోలేక చాలా మంది మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యాలు కార్మికుల పై దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కిరణ్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆనంద్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేంద్ర, నాయకులు రవీంద్రారెడ్డి, ముఖేష్, రాజేష్, రాజగోపాల్, మహేష్ పాల్గొన్నారు.

జెండాను ఆవిష్కరిస్తున్న అధ్యక్షులు శ్రీనివాసులు

స్వచ్ఛందంగా భూమి దానం

భూములు దానం చేసిన రైతులు

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: పరుశు రామేశ్వర స్వామి ఆలయానికి ప్రత్యేక బైపాస్ రోడ్డు నిర్మాణానికి రైతన్నలు స్వచ్ఛందంగా భూమి దానం చేశారు. ఏర్పేడు మండలంలోని గుడిమల్లం ఆలయానికి సోమవారం 7వ తేదీ నుండి ప్రత్యేకంగా ఏపీ టూరిజం బస్సులు నడిచాయి. ఈ నేపథ్యంలో రేణిగుంట నుండి ఆలయానికి వెళ్లే మార్గ మధ్యంలో ఉన్న పాపానాయుడుపేట బస్టాండు వద్ద నిత్యం ట్రాఫిక్ జామ్ కావడంతో రాక పోకలకు ఇబ్బందిగా ఉంటుందని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సహకారంతో వెలుపల పక్కన ఉన్న స్వర్ణముఖి నదిని ఆనుకొని బైపాస్ రోడ్డు నిర్మించాలని రైతులను కోరడంతో స్వచ్ఛందంగా రైతులు తమ భూమిని కొంత మేర ఆలయ బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఇచ్చారు. స్వచ్ఛందంగా భూమిని ఇచ్చిన రైతులకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెంటనే బైపాస్ రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభించారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి: సిపిఎం

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జనార్ధన్

ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలం కారూరు గ్రామంలో గత 15 రోజులుగా తాగునీటి సమస్యతో అల్లాడుతున్నారని, వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రం పిచ్చాటూరులో జనార్ధన్ తాగునీటి సమస్యను పరిశీలించారు. కారూరులో తాగునీరు లేక గత 15 రోజులుగా ప్రజలు అల్లాడుతున్నా అధికారులు ఎలాంటి పరిష్కారం చూపకపోవడం దారుణం అన్నారు. పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ తాగునీటి సమస్యకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉండగా పట్టించుకోకపోవడంతో 15 రోజులుగా గ్రామస్తులు తాగునీటి కోసం అల్లాడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. వెంటనే అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రామచంద్రారెడ్డి, నియోజకవర్గ నాయకులు ఎం రమేష్, మండల నాయకులు మురుగన్, మునుస్వామి పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది'తో లాభసాటి వ్యవసాయం

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: 'పొలం పిలుస్తోంది'తో లాభసాటి వ్యవ సాయం పొందవచ్చని ఏవో ఖాదర్ బాష తెలిపారు. మండలం లోని ఎల్లమంద, ఉస్తికాయల పెంట గ్రామ పంచాయ తీలలో మంగళ వారం 'పొలం పిలుస్తోంది' గ్రామ సభలు నిర్వహించారు. ఈ సభలలో రైతులకు లాభసాటి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. వరి, వేరుశనగ, మామిడి, పిఎండిఎస్ ప్లాట్లను పరిశీలించి పంట సమయంలో రైతులు పాటించవలసిన మెలకువలు గురించి అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి తెలిపి మట్టి నమూనా సేకరణ పంటలో విత్తన శుద్ధి, ఎరువుల యాజమాన్యం పురుగుల తెగుళ్లపై నివారణ చర్యలు గురించి పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రం ద్వారా సబ్సిడీపై పశు గ్రాస విత్తనాలు, సంపూర్ణ మిశ్రమ దాన, గడ్డి కత్తిరించే యంత్ర పరికరాలు సరఫరా చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవ్య చంద్రిక, కృష్ణకాంత్, రైతు సేవ సిబ్బంది జాహ్నవి, భాను ప్రకాష్, రాజశేఖర్ వెటర్నరీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నాయుడుపేట : నాయుడుపేట మండలం వ్యవసాయ అధికారి జే గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం గొట్టిప్రోలు, పుడేరు గ్రామంలో ' పొలం పిలుస్తోంది..' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి జై గణేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా రైతులకు నారుమడి లో మెలుకువలు, విత్తనాలు, నారుమడి, చల్లేముందు కచ్చితంగా చేయాల్సిన విత్తనశుద్ధి గురించి వివరించారు. 30కేజీ ల విత్తనాలు ను 5 సెంట్లకు వేయాలని, నారుమడిలో చల్లే ముందు విత్తనాలు 24గంటలు నానబెట్టి 12 గంటలు నుండే చల్లాలని సూచించారు.

పంచాయతీ కార్యదర్శి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): మంగళం పరిధి లోని తిరుమల నగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వాతిశ్రీ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. స్వాతిశ్రీ గతంలో చంద్రగిరి మండలం, దోర్నకంబాల గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆమె తిరుమల నగర్ గ్రామ పంచాయతీకి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ టిడిపి అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి చెన్నరాయప్ప, ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ అధ్యక్షులు కొల్లూరి ఈశ్వరయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

స్వాతిశ్రీని అభినందిస్తున్న నాయకులు

'పిల్లారి సేవలు వెలకట్టలేనివి'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పిల్లారి ఫౌండేషన్ అధినేత పిల్లారి దుర్గాప్రసాద్ సేవలు వెలకట్ట లేనివని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ అన్నారు. పిల్లారి దుర్గాప్రసాద్ నాలుగవ వర్ధంతిని మంగళవారం బజారు వీధిలోని పిల్లారి ఫౌండేషన్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం 300 మంది పేదలకు అన్నదానం చేశారు. బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్ దుర్గాప్రసాద్ సేవలను గుర్తుకు తెచ్చి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుఖబ్రహ్మాశ్రమ మేనేజర్ ఈశ్వర్ స్వామి, పిల్లారి ఫౌండేషన్ చైర్మన్ అమరావతి, టోనీ, నేతాజీ, మురళి పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న రాయపు సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని విశ్వనాథపురం అగ్రహారం గ్రామానికి చెందిన కర్రెద్దుల మినరల్స్ అధినేత రాయపు సుబ్రహ్మణ్యం రెండవ కుమారుడు రాయపు సాహిత్ మిత్ర రెండవ జన్మదిన వేడుకలను మంగళవారం శ్రీ కోటమ్మతల్లి దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాహిత్ మిత్ర జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా కోట ఎస్ఐ పవన్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు, శ్రీ కోటమ్మ దేవస్థానం చైర్మన్ నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డిలు హాజరయ్యారు. అనంతరం సాహిత్ మిత్ర కేక్ కట్ చేసిన అనంతరం విశ్వనాథపుర అగ్రహారం గ్రామానికి చెందిన పలువురు వృద్ధులకు దుప్పట్లు, అటికి పండ్లను అందించారు. జన్మదిన వేడుక లకు విచ్చేసిన పెద్ద లందరూ సాహిత్ మిత్రను ఆశీర్వదించారు. తొలిగా రాయపు సుబ్రహ్మణ్యం దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కోట ఎస్ఐ పవన్‌కుమార్, యర్రబల్లి మధుసూదన్ రెడ్డి, మీజూరు మల్లికార్జున్ రావు, పుల్లూరు శ్రీనివాసులు రెడ్డి, వాకా విజయభాస్కర్ రెడ్డి, కొనిశెట్టి రమేష్, బీగం సురేష్ బాబు, అల్లం రమణయ్య వెంపులూరు బాబురావు, ఆవుల సుబ్బయ్య, పన్నగ సాయి పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపుపై హర్షం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : జమ్మూ కాశ్మీర్‌లో కాంగ్రెస్ విజయదుందుభి మోగించిన సందర్భంగా గూడూరు కాంగ్రెస్ నాయకులు బాణ సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ రామకృష్ణారావు మాట్లా డు తూ దేశానికి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వచ్చేనే దేశప్రజలు కులమతాలకు అతీతంగా స్వేచ్ఛగా బతకగలుగుతా రన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వం లో రాబోయే ఎలక్షన్ లలో కాంగ్రెస్ దేశంలో సుస్థిర పాలనను తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విజయం దేశానికే గర్వ కార ణం అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దర్శి నాగభూషణం , కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచ మానవహక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నజీర్ ఖాన్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ప్రపంచ మానవ హక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నజీర్‌ఖాన్ నియమితులైనారు. నజీర్ ఖాన్ చేసిన సేవలకు గాను ప్రపంచ మానవ హక్కుల మండలి గుర్తించి ఆయన్ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తానని తెలిపారు. తనకు ఇచ్చిన ఈ పదవిని సద్వినియోగం చేసుకొని మానవహక్కుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.

'బ్యూటీ పార్లర్'పై ఉచిత శిక్షణ

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి): యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ చంద్రగిరిలో అక్టోబర్ 15వ తేదీ నుండి 30 రోజుల పాటు 'బ్యూటీ పార్లర్ పై (మహిళలకు) ఉచిత శిక్షణ ప్రారంభిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ పి సురేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ పొందేందుకు తెల్ల రేషన్ కార్డు కలిగిన చిత్తూరు, తిరుపతి జిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన 19 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య వయసు కలిగిన నిరుద్యోగ మహిళలు అర్హులని తెలిపారు. కనీస విద్యార్హత 10వ తరగతి చదివి ఉండాలని, శిక్షణ సమయంలో ట్రైనీస్‌కి ఉచిత భోజనం కల్పిస్తామని, రాను పోను ఒక్కసారి ఛార్జీలు ఇస్తామని తెలిపారు.

తగ్గేదేలే..!

- భారీగా పెరిగిన కూరగాయల ధరలు..
- వర్షాలతో తగ్గిన దిగుమతి
- కేజీ ఉల్లిపాయలు రూ.50పైనే
- ధరలు పెంచిన వ్యాపారులు
- సామాన్యులకు తప్పని తిప్పలు

మార్కెట్లో కూరగాయల ధరలు మండిపోతున్నాయి.. దాదాపు అన్ని కూరగాయలూ సెంచరీ మార్క్‌కు చేరువ అవుతున్నాయి. ధరలతో సామాన్యులు తిప్పలు పడుతున్నారు.. రూ.500లు తీసుకెళ్తే ఐదారు రకాల కూరగాయలు తెచ్చుకోవడం కష్టంగా మారింది. పెరుగుతున్న ధరతో వినియోగదారులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. కానీ కూరగాయల ధరలు మాత్రం.. తగ్గేదేలేదంటూ భారీగా పెరుగుతున్నాయి.

ప్రజాశక్తి- తిరుపతి టౌన్:

కొత్తిమీర రేటు కొండెక్కింది.. పప్పులో వేసుకునే పాలకూర ధర సైతం బాగా ప్రియమైంది.. వీటితో పాటు నిన్న, మొన్నటి వరకు అన్ని వర్గాల ప్రజలకూ అందుబాటులో ఉన్న బెండకాయ, దొండకాయ, వంకాయ, బీర, సొరకాయ తదితర కూరగాయల ధరలు సైతం క్రమేపీ పెరుగుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఉల్లి ధర కూడా రోజురోజుకూ పెరుగుతోంది. ఉల్లి ధర టన్ను రూ.51వేలు పలికి ఆరునెలల గరిష్టానికి చేరింది. అక్కడ కిలో రూ.51లు పలుకుతుండగా బహిరంగ మార్కెట్లో కిలో రూ.60లు అమ్ముతున్నారు. పప్పు, ఉప్పు కంటే ఆకుకూరల ధరలు భారీగా పెరిగిపోతుండడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వివిధ రకాల కూరగాయల దిగుమతి బాగా తగ్గింది. మరీ ముఖ్యంగా ఆకుకూరలు, పాలకూర, కొత్తిమీర, పుదీనా లాంటివి ఆశించిన మేరకు దిగుబడి రాకపోవడంతో పాటు దేవీ నవరాత్రుల సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదానాల నేపథ్యంలో సరుకు ధరలు అడ్డగోలుగా పెంచేసి దోచుకుంటున్నారు వ్యాపారస్తులు. సాధారణంగా మార్కెట్లలో ఇతర కూరగాయలతో పోల్చితే ఆకుకూరల రేట్లు అన్ని వర్గాల ప్రజలకూ కాస్తంత అందుబాటులో ఉంటాయి. రూ.30లు పెడితే నాలుగు నుంచి ఆరు కట్టల ఆకు కూరాలు వచ్చేవి. ఇక కొత్తిమీర, పుదీనా కట్టలు రెండు, మూడు వచ్చేవి. కానీ ఇప్పుడా పరిస్థితే లేదు. చిన్నసైజు పాలకూర కట్ట ధర రూ.20ల వరకు చెబుతున్నారు. పది రూపాయలకు కొత్తిమీర అడిగితే ఇచ్చేదే లేదంటున్నారు. మార్కెట్లలో అయితే నాలుగు కట్టల పాలకూర రూ.100లకు పైమాటే రూ.500 పట్టుకునివెళ్తే కనీసం నాలుగైదు రకాల కూరగాయలు కూడా రావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూరగాయలరేట్లు మరో వారంలోగా దిగి వచ్చే అవకాశం ఉందని మార్కెట్ అధికారులు చెబుతున్నారు. వర్షాల కారణంగానే ఆకుకూరల దిగుమతి తగ్గిందని చెబుతున్నారు. రైతుబజార్లకు సరుకు రాకుండా కొంతమంది కూరగాయలను నేరుగా రైతుల దగ్గర కొనుగోలు చేసి రవాణా ఛార్జీలను సాకుగా చూపి సామాన్యులకు కూరగాయలు అందకుండా చేస్తున్నారని ఇలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు.

కూరగాయల ధరలు ఇలా..

చిక్కుడు రూ.80 -100	టొమాటో రూ.31
వంకాయ రూ.35	బెండకాయ రూ.45
క్యారెట్ రూ.60	దొండకాయ రూ.45
ఉల్లిగడ్డ రూ.54	క్యాప్సికమ్ రూ.70
పాలకూర కట్ట రూ.30	కొత్తిమీర రూ.30

పేదింటి విద్యా కుసుమానికి ప్రశంసలు

హేమశ్రీని అభినందిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి -సత్యవేడు : పదో తరగతి పరీక్ష రీ వెరిఫికేషన్ ఫలితాలలో 590 మార్కుల తో సత్యవేడు నియోజకవర్గ, మండల టాపర్ స్థానం దక్కించుకున్న హేమశ్రీని తిరుపతి జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు మిలుగు రమేష్ కార్మిక సంఘాలతో కలిసి మంగళవారం విద్యార్థినికి శాలువా కప్పి పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మిలుగు రమేష్ మాట్లాడుతూ నిరుపేద భవన నిర్మాణ కార్మికుడైన పీఎం తిరుమలరెడ్డి లలిత దంపతుల ప్రథమ కుమార్తె హేమశ్రీ 590 మార్కులతో పదో తరగతి పరీక్ష ఫలితాలలో మండల, నియోజకవర్గ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని తల్లిదండ్రులకు పాఠశాలకు, మండలానికి గర్వకారణంగా నిలిచిందని ప్రశంసించారు. నిరుపేద కుటుంబమైనా తన కుమార్తె హేమశ్రీని ప్రోత్స హించి మండల టాపర్‌గా ఉత్తీర్ణత సాధించడంలో తల్లిదండ్రుల కృషి అభినంద నీయమని పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికుడైన తిరుమల రెడ్డి సిఐటియు అనుబంధ సదవాలమ్మ భవన నిర్మాణ కార్మిక సంఘ కార్యకలాపాలలో కార్యదర్శిగా ముందుండి ముఖ్యపాత్ర పోషిస్తున్నారని, ఆయన భార్య లలిత మాస్టర్ స్కూల్ విద్యా సంస్థలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ నిరుపేద విద్యార్థులకు సాయంత్రం సమ యంలో ఉచిత విద్యను అందించ డం హర్షించ దగ్గ విషయమని కొనియాడారు. ప్రభుత్వం, విద్యా శాఖాధికారులు హేమశ్రీ ప్రతిభను గుర్తించి ఆమె విద్యకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. సత్యవేడు విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో రవి హేమశ్రీకి శాలువా కప్పి సన్మానించి అభినంద నలు తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ హేమశ్రీ తమ ప్రతిభను కొనసాగించాలని విద్యా శాఖ తరపున పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. హేమశ్రీ తల్లిదండ్రులు తిరుమలే రెడ్డి, లలిత మాట్లాడుతూ తన కుమార్తె 590 మార్కులు సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తన కుమార్తె ప్రతిభను గుర్తించి అవకాశం ఉంటే ఐఐటీలో స్థానం కల్పించాలని కలెక్టర్‌ని జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు. ప్రతిభను గుర్తించి అభినందించిన నాయకులకు, ఎంఈఓకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మునస్వామి, యేసు, రమేష్, నాగమ్మ, జయమ్మ, భవన నిర్మాణ కార్మిక సంఘ సభ్యులు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మానసిక ఆరోగ్య దినోత్సవం

మానసిక ఆరోగ్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని హ్యూమానిటీ బ్లాక్‌లోని సెమినార్ హాల్లో మహిళా అధ్యయన కేంద్రం సైకాలజీ డిపార్టుమెంటు సంయుక్తంగా మానసిక ఆరోగ్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా 'పని ప్రదేశాలలో మానసిక ఆరోగ్యం - ప్రాముఖ్యత' అన్న అంశంపై మహిళా అధ్యయన కేంద్రం ప్రాజెక్ట్ అసోసియేట్ డాక్టర్ టి చైతన్య అవగాహనను మహిళా విశ్వవిద్యాలయ బోధనేతర సిబ్బందికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమెన్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సి వాణి అధ్యక్షత వహించారు. మనసు ఆనందంగా ఉన్నప్పుడే ఒత్తిడి లేకుండా సమర్థవంతంగా పనిచేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్విమ్స్‌సైకియాట్రీ డిపార్టుమెంట్ హెడ్ డాక్టర్ గణేష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో పురుషులతో పోలిస్తే, మహిళలు ఎక్కువగా మానసిక రుగ్మతలకు గురవుతున్నారని తెలిపారు. ఈ మానసిక రుగ్మతను ముందే గుర్తించడం వల్ల దాని తీవ్రత నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. వివిధ రకాలైన మానసిక రుగ్మతలు, వాటి లక్షణాలను ఎలా గుర్తించాలో సోదాహరణంగా వివరించారు. వ్యాధి తీవ్రత ఎక్కువ అయినప్పుడు వాటి దుష్ప్రభావాలు ఎలా ఉంటాయో వాటిని ఎలా అధిగమించాలో మానసిక వైద్య నిపుణులను సంప్రదించాలని సూచించారు. మానసిక రుగ్మత ల నుండి తప్పించు కోవడానికి పని ప్రదేశాలలో సహచరులతో సత్సంబంధాలను కలిగి ఉండా లని ఆయన వివరిం చారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 2024వ సంవత్స రం థీమ్ గురించి తెలుపుతూ పని ప్రదేశాల్లో మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వవలసిన సమయం, ఒత్తిడిని ఎలా అధిగమించాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి చైతన్య మాట్లాడుతూ భారత దేశంలో మానసిక రుగ్మతలతో బాధపడే వారు దాన్ని ఒక కళంకంగా భావించకుండా వైద్యులను సంప్రదించి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా బోధనేతర సిబ్బందికి మానసిక ఆరోగ్యంపై ఆట-'పాట-మాట' పోటీలను నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో మహిళా అధ్యయన కేంద్ర సిబ్బంది, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా గరుడోత్సవం

-ఇస్కాన్ పట్టువస్త్రాలు సమర్పణ

ప్రజాశక్తి -రామచంద్రపురం (తిరుపతి రూరల్): తుమ్మలగుంట కళ్యాణ వెంకటేశ్వరుడు గరుడ వాహనంపై మలయప్ప అలంకరణలో విహరిస్తూ దర్శనమించారు. గరుడవాహన దారుడైన శ్రీవారిని దర్శించేందుకు ఉమ్మడి చిత్తూరు జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. గరుడోత్సవం ముగిసే సమయానికి సుమారు 75 వేల మందికి పైగా స్వామిని దర్శించుకున్నట్లు అంచనా వేశారు. తుమ్మలగుంట గ్రామానికి వెళ్లే దారులన్నీ జనసంద్రంతో నిండడంతో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు కఠినంగా అమలు చేశారు.

తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో అతి ముఖ్యమైన గరుడవాహన సేవ మంగళవారం రాత్రి భక్తజనుల మధ్య శోభాయమానంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు తరలి రావడంతో తుమ్మలగుంట వీధులన్నీ జనసంద్రమయ్యాయి. భక్తుల సౌకర్యార్థం సాయంత్రం 6 గంటల నుంచే స్వామి వారి గరుడవాహన సేవ ఊరేగింపుగా బయలుదేరినప్పటికీ అర్ధరాత్రి 12 గంటల వరకు వాహన సేవ నిర్వహించారు. గరుడ వాహన సేవలో తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. మంగళవారం ఉదయం విష్ణుమూర్తి మోహినీ అవతారంలో పల్లకీపై ఊరేగారు.

సారె తీసుకెళుతున్న దృశ్యం

గొడుగులు, వస్త్రం సమర్పణ

తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామానికి చెందిన చెంచురెడ్డి గరుడవాహన సేవకు సంబంధించిన కొత్త గొడుగులు, శేష వస్త్రాన్ని స్వామికి సమర్పిం చారు.

సారె సమర్పణ

మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు ఇస్కాన్ ఆలయం అధ్యక్షులు రేవతి రమణ దాస్ ప్రభు పట్టు వస్త్రాలు సారెను సమర్పించారు. తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట, సి గొల్లపల్లి, దుర్గసముద్రం గ్రామాల నుంచి భక్తులు సారె తీసుకువచ్చి సమర్పించారు. సారె తీసుకువచ్చిన భక్తులు అందరినీ ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి, ఆయన కుమారుడు తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు ఆత్మీయ స్వాగతం పలికారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

బ్రహ్మోత్సవాలలో అత్యంత విశిష్టమైన గరుడవాహన సేవలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. కోలాటాలు, చెక్క భజనలు, కీలు గుర్రాలు, పిళ్లనగ్రోవులు, కేరళ వాయిద్యాలతో పాటు భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు, దేవతా మూర్తుల కళారూపాలతో భక్తులను ఆకట్టుకున్నారు.

మున్సిపల్ పార్కులో పాములు బెడద

- ఆందోళనలో పట్టణ ప్రజలు - పట్టించుకోని మున్సిపల్ శాఖ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : స్థానిక మున్సిపల్ పార్కులో పరిశుభ్రత చేపట్టక పోవడంతో చెట్లు రోడ్లపైనే విపరీతంగా ఉండడంతో పాములు బెడద ఎక్కువ గా వుందని పట్టణ ప్రజలు పలుసార్లు ఫిర్యాదు చేసినా మున్సిపల్ శాఖ పట్టించుకోలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఆహ్లాదం.. పిల్లలు పెద్దలు ఉదయం సాయంత్రం వెళుతూ ఉంటారు. వ్యాయామం, నడక వంటివి స్థానికులు నిర్వహిస్తుంటారు. చిన్నపిల్లలు అక్కడ జారుడు బండ ఉయ్యాల ఊగుతూ ఆహ్లాదంగా గడుపుతుంటారు. అలాంటి సమయంలో చుట్టుపక్కల ఎంపీడీవో కార్యాలయం వెనుక నుంచి, మంచినీటి గుంట నుంచి పాములు వస్తున్నాయి. పార్కులో పిచ్చి మొక్కలు కూర్చున్న చోట కుర్చీల వద్ద మొక్కలు దట్టంగా ఉండడం వల్ల పాములు వస్తున్నాయని పలుసార్లు అది మున్సిపల్ శాఖ తెలిపిందన్నారు. కొంత వరకు చెట్లను పిచ్చి మొక్కలు తొలగించి మిగిలిన చోట అలాగే వదిలేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ శాఖ స్పందిం చి మున్సిపల్ పార్కులో పిచ్చి మొక్కలు రోడ్డుపై లేకుండా శుభ్రం చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలలని స్థానికులు కోరుతున్నారు. పార్కులో వ్యాయామం చేసే పరికరాలు మరమ్మతుకు గురయ్యాయని వెంటనే మరమ్మతు చేసేందుకు కృషి చేయాలని కోరుతున్నారు. లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం వద్ద విద్యార్థులు, పెద్దలు కలిసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

చెట్లు దట్టంగా పెరిగి విష సర్పాలకు నిలయంగా మారిన పార్కు

'వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించాలి '

ప్రజాశక్తి -వెంకటగిరి, డక్కిలి: కుష్టువ్యాధి కట్టడికి వైద్య ఆరోగ్య శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తూ ప్రాథమిక దశలోనే గుర్తించి కట్టడి చేస్తోందని తిరుపతి జిల్లా కుష్టు, టీబీ నివారణ అధికారి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక బంగారుపేట పిహెచ్‌సిలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక లక్షణాలను గుర్తించిన వారికి 15 రోజులపాటు సమీప వైద్యాధికారులు, సిబ్బంది పరీక్షలు నిర్వహించనున్నారు. వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా చికిత్స, మందులను పంపిణీ చేయనున్నారు. వ్యాధిని ప్రారంభంలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే నయమవుతుందని, లేదంటే అంగవైకల్యం వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ రాజా నాయక్ , జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ రాజేంద్ర, బంగారుపేట పిహెచ్‌సి డాక్టర్ జినిత , పాతకోట యుపిహెచ్‌సి డాక్టర్ రాజేష్ , చెవిరెడ్డిపల్లి యుపిహెచ్‌సి డాక్టర్ రవితేజ, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి -రామచంద్రపురం: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట క్రాస్ రోడ్డు ఎల్ఎస్ నగర్ కాలనీపై ఓవర్ బ్రిడ్జి ప్రక్కనే వున్న శ్రీ శక్తి చాముండేశ్వరీ దేవి ఆలయంలో శర్నవరాత్రి ఉత్సవం సందర్భంగా లోకేశ్వర్ రెడ్డి, ఎస్ఎస్ హిమగిరి, ఎస్‌కె పాపమ్మ , నందకుమార్, చెంగల్ రెడ్డి, అప్పి రెడ్డి, కుటుంబ సభ్యుల సహకారంతో మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమల్లో ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది, ఉభయదారులు, భక్తులు పాల్గొన్నారు.

నాట్యంతో అలరించిన హర్షిత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: దసరా ఉత్సవాల సందర్భంగా కొత్తపేట సీతాలమ్మ ఆలయం వద్ద మంగళవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇందులో భాగంగా పట్టణానికి చెందిన పాత్రికేయుడు, మీసేవ నిర్వాహకుడు సూర్యకుమార్ హర్షిత తన భరత నాట్య ప్రదర్శనతో భక్తులను ఆకట్టుకుంది. శంకర శ్రీగిరి దుర్గా కవిత్వం, హనుమాన్ చాలీసా, గణేశ పంచరత్నం, తీరాద విలయాటు పిళ్లై తదితర భక్తి పాటలకు తనదైన శైలిలో నాట్యం చేసి వీక్షకుల ప్రశంసలు అందుకుంది. అనంతరం హర్షితను నిర్వాహకులు షీల్డ్, సర్టిఫికెట్ అందజేశారు.

నాట్యం చేస్తున్న హర్షిత

క్రైం న్యూస్

హత్య కేసులో నిందితుల అరెస్టు

పోలీసులు అదుపులో వున్న నిందితులు

ప్రజాశక్తి- ఏర్పేడు: ఏర్పేడు మండలంలోని రావిళ్లవారి కండ్రిక సమీపంలో ఇరుగల్లప్ప చలం స్వామి గుడి వద్ద మామిడి తోటలో చోటు చేసుకున్న హత్య కేసు సంఘటనలో ఇద్దరు నిందితులను పాపానాయుడు పేటలోని జీ పాలెం క్రాస్ వద్ద మంగళవారం ఏర్పేడు సీఐ ఎస్ జయచంద్ర అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో సిఐ మాట్లాడుతూ జీపాళెం క్రాస్ వద్ద అనుమానిత వ్యక్తులు తిరుగుతున్నారని వచ్చిన సమాచారంతో తమ వృందంతో కలిసి అక్కడికి వెళ్లగా పోలీసు సిబ్బందిని చూసి నిందితులు పారిపోవడానికి ప్రయత్నించారని తెలిపారు. దీంతో తమ బృందం చాకచక్యంగా పట్టుకొని అదుపులోకి తీసుకుని విచారించగా వారు నేరాన్ని అంగీకరించినట్లు, నేరానికి కారణం ఏమని ప్రశ్నించగా మృతుడు ప్రవీణ్ కుటుంబానికి, నిందితుడు దినేష్ కుటుంబానికి మనస్పర్థలు వున్నాయని, ఇద్దరూ కలిసి మద్యం తాగుతున్నప్పుడల్లా మృతుడు ప్రవీణ్ సూటి పోటి మాటలతో తిడుతూ కొడుతూ ఇబ్బంది పెడుతుండడంతో అది మనసులో జీర్ణించుకోలేని దినేష్ తన స్నేహితుడైన రేణిగుంట మండలం ఎస్‌టివి నగర్, కుర్ర కాలువ గ్రామానికి చెందిన లోకేష్‌తో చర్చించగా వారిద్దరూ ప్రవీణ్‌ను చంపాలని నిశ్చయించుకుని వ్యూహం పన్నారని దాని ప్రకారం ఈనెల 4వ తేదీ ప్రవీణ్‌ను పాపానాయుడు పేట వద్దకు పిలిపించుకుని అందరూ కలిసి మద్యం తాగి వ్యూహం ప్రకారం రావిళ్ల వారి కండ్రిగ సమీపంలోని మామిడి తోటలో వెంట తెచ్చుకున్న మొచ్చు కత్తితో ప్రవీణ్ మెడ మీద, చాతి మీద, గొంతుపై, శరీరంపై విచక్షణారహితంగా గాయాలు చేసి చంపి అక్కడ నుంచి ప్రవీణ్ మోటార్ సైకిల్ పై పారిపోయి మోటార్ సైకిల్ ను, కత్తిని, , సెల్ ఫోను రహస్య ప్రదేశంలో దాచివుంచి పారిపోయారని తెలిపా రన్నారు. నిందితులు ప్రవీణ్‌ను హత్య చేసింది తామేనని అంగీకరించారని తెలిపారు. నిందితుడు దినేష్‌పై రేణిగుంట, గాజులమండ్యం పోలీసు స్టేషన్లో కేసు నమోదై వుందని తెలిపారు. మృతుడు ప్రవీణ్‌పై మూడు కేసులు వున్నాయని, రౌడీషీటర్ కూడా తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ అయిందని తెలిపారు. అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించామని సిఐ తెలిపారు. నిందితు లను పట్టుకున్న ఏర్పేడు సిఐ జయచంద్ర వారి బృందాన్ని ఎస్‌పి అభినందించి రివార్డులు ప్రకటించారని తెలిపారు.

'ఆరోగ్య సేవల పనితీరు మెరుగు పరుచుకోవాలి'

దొరవారిసత్రం: ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పనిచేస్తున్న ఎంఎల్ హెచ్‌పి, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు అందించే ఆరోగ్య సేవల పనితీరు మెరుగుపరచుకోవాలని వైద్యాధికారి చైతన్య సూచనతో కూడిన హెచ్చరిక చేశారు. మంగళవారం దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలవారీ నిర్వహించే ఆశా డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, వారికి పలు సూచనలు చేశారు. ప్రధానంగా మనం ప్రజలకు అందించే హెల్త్ పారామీటర్స్ పర్సంటేజీ తక్కువ స్థాయిలోకి ఉండకుండా, అందరూ చేస్తున్న ఆరోగ్య సేవలను ఎప్పటికప్పుడు ఆన్‌లైనులో నమోదు చేయాలని సూచించారు. మాతా శిశు సంరక్షణ సేవల విషయంలో ప్రభుత్వం ప్రధాన దృష్టి పెడుతుందని, ఏ ఆరోగ్య కార్యకర్త అయినా వారి పనితీరులో లోపం కనిపిస్తే అధికారులు చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. పిహెచ్‌సిలో పనిచేసే సిబ్బందితో పాటు, క్షేత్రస్థాయిలో పనిచేసే ఆరోగ్య సిబ్బంది కూడా పని వేళలు పాటిస్తూ యూనిఫామ్ ధరించి పని చేయాలనిన్నారు. నిర్లక్ష్యం వహించి అలసత్వంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రెండవ శనివారం,సెలవు దినమైన సచివాలయ ఏఎన్ఎంలు, విధిగా వ్యాధి నిరోధక టీకాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలకు "మాత శిశు సంరక్షణ " అనే అంశంపై ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు చంద్రకళ, సి హెచ్ ఓ సంపూర్ణమ్మ, హెల్త్ విజిటర్ మైథిలి, ఎంఎల్‌హెచ్ పి, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్, ల్యాబ్ టెక్నీషియన్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

శాప్ ఛైర్మన్‌కు తెలుగు యువత శుభాకాంక్షలు

శాప్ ఛైర్మన్ రవినాయుడిని సన్మానిస్తున్న తెలుగు యువత నాయకులు

ప్రజాశక్తి -నాయుడుపేట: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ శాప్ (ఎస్ఏఏపి) ఛైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏ రవి నాయుడుని తిరుపతి జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు అవదానం సుధీర్ ఆధ్వర్యంలో నాయుడుపేటకు చెందిన తెలుగు యువత యువకులు తిరుపతి లో కలెక్టరేట్ వద్ద ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో యువత చాలా చురుకుదనంగా ఉందని స్పోర్ట్స్ పరంగా యువతను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. యువతను అన్ని రంగాలలో ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలని ఆకాంక్షించారు. స్పోర్ట్స్ పరంగా మీ మండలాల్లో ఎలాంటి సహకారం కావలసి వచ్చినా ఎప్పుడయినా తనని కలవచ్చని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు నెలవల ప్రసాద్, తెలుగు యువత నాయకులు గుడ్లూరు సుమంత్ నాయుడు, పుట్టా విష్ణు, డేవిడ్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, గూడూరు.

O.S.No. 298 / 2021

పట్టిమి రజని - వాది

వర్సెస్

పన్నెటి @ పందెటి బాలమురళి - ప్రతివాది

నోటీసు టు ప్రతివాది

పన్నెటి @ పందెటి బాలమురళి, తండ్రి **రాజేంద్ర,** రామచంద్ర నగర్, కె.టి. రోడ్డు, తిరుపతి అర్బన్, తిరుపతి జిల్లా.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారికోర్టులో ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే01-11-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎం.శ్రీనివాసులు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
వాది తరపు న్యాయవాది, గూడూరు.
సెల్: **9441557751**

IN THE COURT OF THE IIIrd ADDITIONAL JUNIOR CIVIL JUDGE : TIRUPATI
O.S.No.280 / 2023
Bank of Baroda Annamaiah Circle Branch, Tirupati, rep by its chief Manager ...Plaintiff
Vs.
M/s MSPVC rep. by its Prop. M.Muni Krishnan and 2 others ...Defendants
Suit Summons to Defendants No.3
Mr. Vasudevan S/o Chengaiah, Employee, Working as Macanic (Blacksmith) Emp.No.11573, TTD Transport, K.T.Road, Tirupati And Residing at D.No.4-114, Srikrishna Nagar, M.R.Palli, Tirupati, Tirupati District.
The Plaintiff filed the suit for recovery of amount Rs. 2,51,043-00 against You (defendants No.1 to 3). The above case is posted to 17.10.2024 at 10.30 A.M. in the above court for your appearance and raise objections if any either in person or through advocate otherwise the matter will be decided on the records available in the case.
Hearing Date: 17-10-2024
G.MADHUSUDHANA REDDY
Advocates for Plaintiff, Tirupati
Cell: 09440934263

IN THE COURT OF THE IIIrd ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION): TIRUPATI
O.S.No.699 of 2023
State Bank of India SARC office Renigunta By-pass Road Tirupati rep. by its chief Manager ...Plaintiff
Vs.
M/s Sree Pooja Fashions and another ...Defendants
Suit Summons to Defendants
1) M/s Sree Pooja Fashions, rep by its Proprietor Sella Hemadri, Sio S. Ramaiah, having place of business, At D.No.159/8, Ground Floor, T.K. Street, Tirupati-517501 and Residing at D.No.18-1-652/B2, Bhavani Nagar, Opp. Swetha Hospital, Tirupati -517501, Tirupati District.
2) Sella Hemadri S/o S. Ramaiah, Business Proprietor of M/s Sree Pooja Fashions, Residing at D.No.18-1-652/B2, Bhavani Nagar, Opp. Swetha Hospital, Tirupati-517501, Tirupati District.
The Plaintiff filed the above suit against the defendants for recovery of the amount due of Rs.5,09,523.00 and the above case is posted to 16-10-2024 at 10-30 A.M. in the above court for your appearance and raise objections if any either in person or through advocate otherwise the matter will be decided on the records available in this case.
Hearing Date:16-10-2024 at 10.30a.m.
KESARLA CHANDRA SEKHAR
Advocates for Plaintiff, Tirupati

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, GUDURU
I.P.NO.2/2024
Sarvepalli Ankaiah ...Petitioner
Vs
1. Madhana Bala Subramanyam
2. Madhana Rajini
3. Sarvepalli Mallikarjuna
4. Pasupuleti Venu
5. Kantepalli Ravi ...Respondents

జనరల్ నోటీసు

పై నంబరున పిటిషనరు తనని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఐ.పి.నెం.2/2024ను దాఖలు చేసియున్నందున, సదరు ఐ.పి.పై ఎవరికైనను ఆక్షేపణలు ఉన్న యెడల తేది:14.10.2024దిన ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

ఇట్లు
యస్.దయాకర్, బి.కాం., యల్.యల్.బి.,
పిటిషనరు తరపు అడ్వకేట్, గూడూరు